గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా సుధారాణి

రామాయంపేట, అక్టోబర్ 26: రామాయంపేట సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా సుధారాణి శనివారం బాధ్యతలు చేపట్టారు. విద్యాశాఖ ఉన్నత స్థాయి అధికారులు ఈ మేరకు ఆదేశాలను జారీ చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మా ట్లాడుతూ గురుకులం, కళాశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గురుకులాన్ని ఆదర్శ గురుకులంగా తీర్చిదిద్దుతానన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నిజాంపేట, అక్టోబర్ 26: చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన ఘటన నిజాంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన శివమల్లు (45) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. శివయ్య అప్పుడప్పుడు స్థానికంగా ఉన్న హైదర్ చెరువులో చేపలు పట్టడానికి వెళ్లేవాడు. ఈ క్రమంలోనే శుక్రవారం చేపలు పట్టడానికి వెళ్తున్నాని చెప్పి సాయంత్రమైనా ఇంటికి రాలేదు. శనివారం ఉదయం శివమల్లు మృతదేహం చెరువులో లభ్యమైంది. చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందాడు. మృతుడి భార్య ఐలవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

మెదక్ మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాస్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 26: మెదక్ మున్సిపల్ కమిషనర్ జానకీరామ్ సాగర్ బదిలీ అయ్యారు. ఈమేరకు శనివారం డీఎమ్‌ఏ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. జానకీరామ్‌సాగర్ జీహెచ్‌ఎమ్‌సీకి బదిలీ కాగా మెదక్ మున్సిపల్ కమిషనర్‌గా జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మెదక్‌కు రానున్నారు.

పాఠశాల తాళం పగులగొట్టి బియ్యం చోరీ



గది తాళం పగులగొట్టిన దృశ్యం

చేగుంట, అక్టోబర్ 26: పాఠశాల తాళం పగులగొట్టి మధ్యాహ్న భోజనం బియ్యాన్ని ఎత్తుకెళ్లిన ఘటన చేగుంట మండలంలోని కర్నాల్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రాత్రి జరిగింది. శనివారం పాఠశాల హెచ్‌ఎం సీఎచ్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. రోజులాగే శుక్రవారం పాఠశాల పూర్తైన తరువాత అన్ని గదులకు తాళాలు వేశామన్నారు. అర్ధరాత్రి వేళ దొంగలు గది తాళాలు పగులగొట్టి అందులోని రెండు సంచుల బియ్యాన్ని ఎత్తుకుపోయారని, బియ్యం విలువ సుమారు రూ.6వేల వరకు ఉంటుందన్నారు. ఈ విషయాన్ని చేగుంట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సత్యనారాయణ తెలిపారు.

నర్సాపూర్ పీఎస్‌లో ఓపెన్ హౌస్ ప్రోగ్రామ్

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్సై

నర్సాపూర్, అక్టోబర్ 26: నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై లింగం ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ ప్రోగ్రామ్‌ను శనివారం నిర్వహించారు. విద్యార్థులకు వెపన్స్ చూపించి వాటి గురించి వివరించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333979.
NT-98842

★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

CHANGE OF NAME

★I, ANANTHOJI PRAVEEN KUMAR, R/o. H.No. 12-1-123, Flat No. 402, Sri Thirumala Saffire Apartments, Ganesh Nagar, Siddipet Urban Mdl., Siddipet Dist., Pin: 502 103, have Changed My Name as ANANTHOJU PRAVEEN KUMAR as per Aadhar.
NT-TPT Reddy

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వారం రోజుల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు

రామాయంపేట హరిజన కాలనీలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

రామాయంపేట: నిజాంపేట మండలంలోని బాధిత కుటుంబానికి ఎల్‌వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే

మెదకరూరల్: మాల్కాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారభిస్తున్న పీఏసిఎస్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి

- ధాన్యానికి మద్దతు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

రామాయంపేట, అక్టోబర్ 26: వారం రోజుల్లోనే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. శనివారం రామాయంపేట పట్టణంలోని హరిజన కాలనీ, మండలంలోని తొనిగండ్ల, లక్ష్మాపూర్, కాట్రియాల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్నవడ్లకు రూ.500 బోనస్ ప్రభుత్వం ఇస్తున్నదన్నారు. దళారుల ప్రమేయం లేకుండానే రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మకాలు చేసుకో వచ్చన్నారు. కార్యక్రమంలో రామాయంపేట పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, పీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, పల్లె రాంచంద్రాగౌడ్, తొనిగండ్ల ఎంపీటీసీ నాగులు, సీఈవో నర్సింలు,శ్రీధర్‌రెడ్డి,కౌన్సిలర్ దేమె యాదగిరి,నాయకులు వెంకటేశ్, దాకిస్వామి, కుమార్ సాగర్, బైరంకుమార్ పాల్గొన్నారు.

ఐలమ్మ ఆదర్శ వంతురాలు: ఎమ్మెల్యే

చాకలి ఐలమ్మ ఆదర్శ వంతురాలని ఎమ్మెల్యే అన్నారు. దంతేపల్లిలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. రజక, పద్మశాలి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సంగుస్వామి, మ్యాకల జయరాములు, మెట్టు గంగారాం తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీని అందజేత

నిజాంపేట మండలం చల్మెడ గ్రామానికి చెందిన తుమ్మన సుధాకర్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి రూ.75వేల ఎల్‌వోసీని అందజేశారు.

దళారులకు అమ్మి మోసపోవద్దు

మెదక్‌రూరల్, అక్టోబర్26: ధాన్యాం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని మెదక్ పీఏసిఎస్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి అన్నారు. మెదక్ మండలంలోని మాల్కాపూర్ తండా, వెంకటపూర్, పేరూర్, ర్యాలమడుగు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు మోహన్‌నాయక్, ఆంజనేయులు పాల్గొన్నారు

మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి, దేవాదాయ, వైద్య, మున్సిపాలిటీ, టూరిజం శాఖల అధికారులతో సమీక్ష
- కలెక్టర్ రాహుల్‌రాజ్

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి శాఖల వారీగా మౌలిక వసతుల కల్పనపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు శాఖల వారీగా ప్రతిపాదనలు తయారు చేయడంపై ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, దేవాదాయ, వైద్య, మున్సిపాలిటీ, టూరిజం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. శాఖల వారీగా ప్రతిపాదనలు తయారుచేస్తే సీఎం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు లిపారు. మెదక్ ఎంట్రన్స్‌లో వెల్కమ్ బోర్డు సరికొత్త ఆలోచనలతో మెదక్ అంటే మెతుకు సీమ బియ్యం గింజ బ్యాక్ గ్రౌండ్ వచ్చేలా, చూపరులను ఆకట్టుకునేలా తయారు చేయించాలన్నారు. యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఈ సెంటర్లలో కుక్కలు, కోతులు, జంతు జనన నియంత్రణ చర్యలు చేపట్టడం, వైద్య కళాశాల ప్రాంగణంలో హాస్పిటల్, స్టాఫ్ క్వార్టర్స్ సిబ్బంది, వసతి గృహాలు, ఎస్టిమేట్స్ సిద్ధం చేయడం, టూరిజం అభివృద్ధి ఏడుపాయల వనదుర్గామాత ఆలయానికి సంబంధించి రోడ్డు వైండింగ్, హోటల్ కం టూరిజం గెస్ట్ హౌస్, మెయిన్ రోడ్ నుంచి టెంపుల్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, పార్కింగ్ స్థలాలు, మెదక్ చర్చి, సంబంధించి వచ్చే డిసెంబర్ నాటికి చర్చి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని సెలబ్రేషన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. చర్చి పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా మెదక్ చర్చి ప్రాంగణంలో సభ్యులతో సమన్వయంతో అభివృద్ధికి ఎస్టిమేట్స్ తయారుచేయాలన్నారు. మెదక్ బస్టాండ్ మోడ్రనైజేషన్, సరికొత్త ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్, మున్సిపాలిటీ పరిధిలో చిల్డ్రన్స్ పార్క్, ఇరిగేషన్ చెరువులు, మినీ ట్యాంక్ బండ్స్, మెదక్ పోర్ట్ అభివృద్ధి, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి బ్రిడ్జెస్, యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసే దిశగా నివేదిక తయారు చేయాలన్నారు. మౌలిక సదుపాయాలు కల్పనతో జిల్లా అభివృద్ధి ఇతర జిల్లాలతో పోటీ తత్వంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీవో శ్రీనివాసరావు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, దేవాదాయ వైద్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర పథకాలు ప్రజలందరికీ అందాలి

రామాయంపేట పాలకవర్గంతో సమావేశం నిర్వహిస్తున్న శిక్షణ బృందం సభ్యులు

రామాయంపేట, అక్టోబర్ 26: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ట్రైనీ ఐఏఎస్‌ల బృందం సభ్యులు పేర్కొన్నారు. శనివారం రామాయంపేట పురపాలికకు విచ్చేసిన వారు పట్టణంలోని కౌన్సిలర్లు, సిబ్బందితో సమావేశమయ్యారు. బృందం సభ్యులు రామాయంపేటలోని 12 వార్డులు, డంపుయార్డు, నర్సరీ, వైకుంఠధామం తదితర వాటిని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. బృందాన్ని పురపాలిక చైర్మన్ సన్మానించారు. కమిషనర్ మామి డి దేవేందర్, మేనేజర్ శ్రీనివాస్, నవాత్ ప్రసాద్, శ్రీధర్ రెడ్డి, శ్రీనువాస్, చల్మెడ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

నర్సాపూర్ మున్సిపాలిటీలో పర్యటన

నర్సాపూర్, అక్టోబర్ 26: నర్సాపూర్ మున్సిపాలిటీలో ట్రైనీ సివిల్ సర్వీసెస్ ఆఫీసర్స్ రెండు రోజుల శిక్షణలో భాగంగా పర్యటించారు. మున్సిపాలిటీలోని అంగన్వాడి కేంద్రాన్ని, కార్యాలయాన్ని, ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల కళాశాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, ఎంపీడీవో మధులత, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ మున్సిపాలిటీలో విద్యార్థులతో మాట్లాడుతున్న శిక్షణ బృందం

డబ్బుల చెల్లింపుల్లో జాప్యం జరగకూడదు

చేగుంట: అధికారులతో మాట్లాడుతున్న తహసీల్దార్ కరీం,ఎంపీడీవో ఆనంద్

నర్సాపూర్, అక్టోబర్ 26: ధాన్యం డబ్బుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం జరుగకుండా జాగ్రత్త వహించాలని తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. శనివారం నర్సాపూర్‌లోని మండల సమాఖ్య కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ మండలంలోని 13 కొనుగోలు కేంద్రాల సీఏలు, సీసీలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు. రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకుండా సానుకూలంగా స్పందించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం గౌరీశంకర్, ఆర్ఐ సిద్దిరాం రెడ్డి, సీసీలు, సీఏలు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలుగొద్దు

చేగుంట, అక్టోబర్ 26: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని నార్సింగి తహసీల్దార్ కరీం, ఎంపీడీవో ఆనంద్ పేర్కొన్నారు. మండలకేంద్రం నార్సింగి తహసీల్దార్ కార్యాలయంలో ఐకేపీ, సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎంపీడీవోతో పాటు ఐకేపీ ఏపీఎం అశోక్, శంకర్, సుల్తాన తదితరులున్నారు.

నర్సాపూర్: సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

ఏడుపాయల్లో ఈవో వింత వైఖరి

ఈవో కార్యాలయం పాకురు ఉండడంతో ఎదుట జారిపడ్డ భక్తుడు

పాపన్నపేట అక్టోబర్ 26: ఇటీవల కురిసిన వర్షాలకు ఏడుపాయల్లో వరదల మూలంగా పాకురుపట్టి భక్తులు జారిపడితున్న కనీసం ఈవో పట్టించున్న దాఖలాలు లేవు. కార్యాలయం ఎదురుగా ఈ ఘటన జరుగుతున్న ఈవో కంటి చూపు మేరలో ఉండి కూడా పట్టించుకోలేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఈవోకార్యాలయం ఎదుట వరదతో పాకురుపట్టింది అక్కడ నీటిలో కాళ్లు కడుక్కుందామని వెళ్లిన భక్తులు శనివారం ఉదయం నుంచి చాలా మంది జారిపడ్డారు. పది గజాల దూరంలో ఉండి కూడా ఈవో కనీసచర్యలు చేపట్టలేదు. అక్కడ పాకురు తొలిగించే ప్రయత్నం చేయకపోగా, భారీ కేడ్లు ఏర్పాటు చేసి భక్తులు అక్కడ వెళ్లకుండా జాగ్రత్తలు కూడా తీసుకోలేదు. భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

విజ్ఞాన శాస్త్రం మానవ జీవితంతో ముడిపడి ఉంది

మెదక్ అర్బన్, అక్టోబర్ 26: విజ్ఞాన శాస్త్రం మానవ జీవితంతో ముడిపడి ఉందని మెదక్ పట్టణ సీఐ నాగరాజు అన్నారు. శనివారం సిద్ధార్థ్ ఆదర్శ జూనియర్ కళాశాలలో పట్టణ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు వ్యక్తిత్వ వికాసం- డ్రగ్స్, మూఢనమ్మకాల నిర్మూలన అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుంబించాలన్నారు. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా మోసం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల హామీలను నెరవేర్చాలి

చేగుంట, అక్టోబర్ 26: కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టీపీటీఎఫ్ మండల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్సింగరావు, బాల పోచయ్య డిమాండ్ చేశారు. శనివారం చందాయిపేట జడ్పీహెచ్‌ఎస్‌లో జరిగిన కార్యవర్గ ఎన్నికల నిర్వహణలో రాష్ట్ర ఉపాధ్యాయ పత్రిక ఎడిటర్ శశిధర్ ఎన్నికల అధికారిగా, పరిశీలకుడిగా జిల్లా ఉపాధ్యక్షుడు విఠల్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. మక్కరాజిపేట జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన నర్సింగరావు, యూపీఎస్ అనంతసాగర్, పాఠశాలకు చెందిన బాల పోచయ్య ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. హెచ్‌ఎం వీ.కిషన్, ప్రభాకర్, రాములు, ధనుంజయ్, సురేందర్, సుధాకర్‌రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, బంగారయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

రామాయంపేట, అక్టోబర్ 26: ప్రజలు సైబర్ నేరాల వలలో పడకుండా జాగ్రత్తలు పాటించాలని లేకుంటే, తమవద్ద బ్యాంకులోని డబ్బంతా గుంజేస్తారని ఎస్సై బాలరాజు తెలిపారు. మండలంలోని ఝాన్సీలింగాపూర్ లోని గ్రామస్తులకు కళాకారుల ద్వారా వారి ఆటపాటలతో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామస్తులు తమవద్ద సెల్‌ఫోన్లతో చాలా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్లు చేసి తమ డాటాను తెలుసుకుని, మోసం చేస్తారన్నారు. ఏ మాత్రం అజాగ్రత్తలు వహించినా మీ సొమ్మును సెకన్లలో మాయం చేస్తారన్నారు. కొత్తవారు ఎవరైనా బైక్‌పై ఎక్కడికైని లిఫ్ట్ ఇస్తానన్నా వెళ్లవద్దన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

సీసీ కెమెరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై మురళి

మెదక్‌రూరల్ , అక్టోబర్ 26: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాల కట్టడి చేయవచ్చని మెదక్ రూరల్ ఎస్సై మురళి అన్నారు. శనివారం ఎస్పీ ఆదేశానుసారం మెదక్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కల్లు కాంపౌడ్ యజమానులకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సీసీ కెమెరాలతో నేరాలు నిర్మూలించేందుకు ఉపయో గపడుతాయన్నారు. వాస్తవాలు తెలుసుకోవచ్చన్నారు. డయల్ 100కు ఫోన్ చేస్తే, పోలీసులు బాధితుల వద్దకు చేరుకుంటారని తెలిపారు. దుకాణాదారులు ప్రతిఒక్కరూ సీసీ కె మెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకులో గురుకుల విద్యార్థి ఎంపిక

అనిల్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

నర్సాపూర్, అక్టోబర్ 26: నర్సాపూర్‌లోని గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవి మాట్లాడుతూ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20న నర్సాపూర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ సెలక్షన్ ఖోఖోలో విద్యార్థి అనిల్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడన్నారు. ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు మహబూబ్‌నగర్‌లో జరిగే 43వ జూనియర్ రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటాడన్నారు. విద్యార్థి అనిల్‌ను వైస్ ప్రిన్సిపాల్ కృష్ణకిశోర్, పీడీ లక్ష్మణ్, పీఈటీ లింగం, రాజు అభినందించారు.

క్రీడాకారులకు రూ.10 వేల విరాళం

విరాళం అందజేస్తున్న మహేశ్‌గుప్తా

శివ్వంపేట, అక్టోబర్ 26 : మండలంలోని శివ్వంపేట, దొంతి గ్రామాల వాలీబాల్ క్రీడాకారులకు శివ్వంపేట మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా రూ.10వేల నగదును విరాళంగా అందజేశారు. మండలంలోని దంతాన్‌పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కన్నారం పోచమ్మ కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పత్రాల శ్రీనివాస్‌గౌడ్, కన్నారం దుర్గేశ్, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, నాయకులు లక్ష్మీనర్సయ్య, చిగుళ్లపల్లి శ్రీనివాస్‌గుప్తా తదితరులు ఉన్నారు.

వల్లభాయ్ పటేల్ పురస్కారానికి చందంపేట వాసి

సిద్దయ్య

చిన్నశంకరంపేట, అక్టోబర్ 26: చందంపేట గ్రామానికి చెందిన యువ రచయిత, గాయకులు ముదిగొండ సిద్దయ్యకు సర్దార్ వల్లభాయ్ పటేల్ పురస్కారం లభించింది. ఈ పురస్కారానికి హోప్ స్వచ్ఛంద సేవా సమితి, సింధు ఆర్ట్స్ అకాడమి నిర్వాహకులు, మాతృ భాష సంస్కృతి సంప్రదాయం అభివృద్ధికి సాహిత్యం ద్వారా కృషి చేస్తున్నందుకు సిద్దయ్యను ఎంపిక చేశారు. ఈ నెల 27న హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో ఈ అవార్డు అందజేయనున్నట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ తాటికొండ శ్రీలత స్వామిరాజ్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

న్యాయం చేయాలని ఎస్పీకి ఫిర్యాదు

మల్లపురం వెంకట్‌రెడ్డి, ఎస్సై మహిపాల్ రెడ్డిపై ఫిర్యాదు

శివ్వంపేట, అక్టోబర్ 26: మల్లపురం వెంకట్‌రెడ్డి, ఎస్సై మహిపాల్‌రెడ్డి తమను బెదిరిస్తూ.. భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, చర్యలు తీసుకోవాలని దొంతి గ్రామానికి చెందిన దళితులు కొదాసు స్వామి కుటుంబసభ్యులు శనివారం ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 16న మల్లవరం వెంకట్‌రెడ్డి కులం పేరుతో దూషించడమే కాకుండా తమపై దాడిచేశాడని, ఈ విషయంలో ఎస్సైని ఆశ్రయిస్తే తమను పట్టించుకోకుండా బయటకు పంపించారన్నారు. వెంటనే తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డిని ఆశ్రయించగా డీఎస్పీ కలగజేసుకుని ఎస్సైకి చెప్పడంతో తమ ఫిర్యాదు స్వీకరించాడన్నా రు. మల్లవరం వెంకట్‌రెడ్డి తమను బెదిరిస్తూ భయబ్రాంతులకు గురిచేస్తున్నాడని, కుల వివక్ష చూపుతున్న ఎస్సై మహిపాల్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డికి ఫిర్యాదు చేసినట్టు బాధితులు తెలిపారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

ఉమ్మడి జిల్లా సీసీఎల్ క్రికెట్ క్రీడలను ప్రారంభిస్తున్న తహసీల్దార్ నారాయణ

చేగుంట, అక్టోబర్ 26: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు ప్రోత్సహించడం అవసరమని తహసీల్దార్ నారాయణ, వాలీబాల్ జిల్లా అసోసిమేషన్ అధ్యక్షుడు పరంజ్యోతి పేర్కొన్నారు. చేగుంటలోని తహసీల్ కార్యాలయంలో ఉన్న ప్లేగ్రౌండ్‌లో ఉమ్మడి జిల్లా సీసీఎల్ క్రికెట్‌ను శనివారం ప్రారంభించారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఉమ్మడి జిల్లా క్రికెట్ క్రీడల్లో పది టీంలు పాల్గొంటాయని, ఒక్కో టీం మూడు సెషన్లలో పాల్గొని విజయం సాధించే వారికి మొదటి బహుమతి 30 వేలు, రెండో బహుమతి 20వేలు, కన్సిలేషన్ బహుమతి 5వేల నగదును అందజేయ నున్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ నర్సింగ్‌యాదవ్, జాతీయ యోగా కోచ్ కరణం గణేశ్ రవికుమార్, నాయకులు రఘురాములు, జూకంటి రాజాగౌడ్, సంద్రుగు స్వామి, కుమార్, చంద్రరెడ్డి, గోవింద్, వడ్డెపల్లి నర్సింహులు, క్రాంతి, వడ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి జడ్జి పరామర్శ

మృతి చెందిన నీలాద్రి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న జిల్లా జడ్జి లక్ష్మీశారద

వెల్దుర్తి, అక్టోబర్ 26: జిల్లా కోర్టులో ప్రాసెస్ సర్వర్‌గా విధులు నిర్వహిస్తున్న వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన కానికె నీలాద్రి(39) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా జడ్జి లక్ష్మీశారద కోర్టు అధికారులతో కలిసి శనివారం ఆరెగూడెం గ్రామానికి వచ్చి నీలాద్రి కుటుంబసభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల నిర్వహణ కోసం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. మృతుడికి భార్య జ్యోతి, కూతురు కావేరీ, కొడుకు అభి ఉన్నారు.

వార్డు ఆఫీసర్‌పై దాడి చేయడం సరికాదు

రామాయంపేట, అక్టోబర్ 26: వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వార్డు ఆఫీసర్‌పై మేనేజర్ సమక్షంలో మున్సిపల్ చైర్మన్ భర్త పొగాకు విశ్వేశ్వర్ అకారణంగా చేయిచేసుకోవడం సరికాదని, వెంటనే ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని వార్డు ఆఫీసర్ల సంఘం డిమాండ్ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫైలుపై సంతకం చేయకుంటే వార్డు ఆఫీసర్‌పై దాడికి దిగిన చైర్మన్ భర్తపై కేసు నమోదు చేసి శిక్షించాలన్నారు. ఈ చర్యను ఖండిస్తూ వార్డు ఆఫీసర్లు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

బిల్లులు చెల్లించాలని ధర్మగ్రహ దీక్ష కరపత్రం

కరపత్రం ఆవిష్కరిస్తున్న టీపీయూఎస్ సభ్యులు

కౌడిపల్లి, అక్టోబర్ 26: ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలంటూ టీపీయూఎస్ జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శనివారం రాయిలాపూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ధర్మగ్రహ దీక్ష కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నేటికి సంవత్సరం కావస్తున్నా ఉపాధ్యాయులకు అందాల్సిన పెండింగ్ బిల్లులు, డీఏ, పీఆర్‌సీలు అంద లేదన్నారు. వెంటనే ప్రకటించాలన్నారు. టీపీయూఎస్ ఆధ్వర్యంలో 28వ తేదీన తాహసీల్దార్‌లకు వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.